'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ..	28.00 ..	30.00
ఆరు మాసాలు ..	14.00 ..	15.00
మూడు మాసాలు ..	7.00 ..	7.75
ఒక మాసం ..	2.40 ..	2.60

VISALAANDHRA VIJAYAWADA-4. Phone 376 30/260 *** Regd No [illegible]

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 147] విజయవాడ • 10 8 1964 సోమవారం [4 పేజీలు 7 పైసలు

సామ్రాజ్యవాదులు యుద్ధాన్ని ప్రారంభిస్తే పెట్టుబడిదారీ విధానానికి సర్వనాశనం తప్పదు

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దురాక్రమణచర్యను ఖండిస్తూ సోవియట్ ప్రధాని కృశ్చేవ్ హెచ్చరిక

వలస బానిసత్వాన్ని, తమ దేశవ్యవహారాల్లో జోక్యాన్ని ప్రజలు ఇక సహించరని ఉద్ఘాటన

మాస్కో, ఆగస్టు 8

ఉత్తరవియత్నామ్‌లో అమెరికా దురాక్రమణచర్యను ఖండించుతూ, సామ్రాజ్యవాదులు గనుక యుద్ధాన్ని ప్రారంభించ సాహసిస్తే పెట్టుబడిదారీ విధానం సర్వనాశనం కాక తప్పదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు తీవ్రంగా హెచ్చరించారు.

అమెరికా యుద్ధనౌకలు ఉత్తరవియత్నాం హద్దులలోకి చొచ్చుకొనివెళ్ళి సైనిక చర్యను రెచ్చగొట్టాయని కృశ్చేవ్ ఖండించారు.

ఉత్తర కొరవన్ లోని ఓర్‌జోనికిజెలో కృశ్చేవ్ చేసిన ఈ ప్రసంగాన్ని సోవియట్ ప్రభుత్వ వర్గిక ఇజ్వెస్తియా ప్రకటించింది. తన ప్రసంగంలో కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నాడు:

సామ్రాజ్యవాదులు గనుక యుద్ధాన్ని ప్రారంభించ సాహసించితే, ప్రపంచ ప్రజలంతా అది తమలేని కష్టాలకూ, బాధలకు దారితీస్తే తీయవచ్చుగాని, పెట్టుబడిదారీ విధానం మాత్రం సర్వనాశనం కాకతప్పదు.

ఖండితంగా జీవించవలెనంటే, ఇతర దేశాల స్వాతంత్ర్యాన్ని గౌరవించవలెనంటే ఉన్మాదులవలె ప్రవర్తిస్తూ ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్గించుకోరాదని, మనం హెచ్చరించాలి. పూర్వంవలె ప్రవర్తించివట్లయితే వారు వర్తమాన యుగంలో ఇక ఎంతోకాలం మనలేరని గ్రహించాలి. ప్రజలు పూర్వంవలె పెట్టుబడిదారీ విధానానికి బానిసలుగా వలస విధానానికి గులాములుగా తీనించడానికి సిద్ధంగాలేరు. తమ స్వాతంత్ర్యంకోసం వారు పోరాడుతున్నారు, పోరాడుతూనే వారు పోరాడుతూనే ఉంటారు.

అమెరికా కాని, ఇతర సామ్రాజ్యవాద దేశాలుకాని దురాక్రమణ దుర్మార్గం ద్వారా, లేక పోలీసుదర్శన ద్వారా వారిని నిరోధించలేవు. అడ్డగించలేవు.

ఉత్తరవియత్నాంమీది అమెరికా జరుపుతున్న దురాక్రమణ దుర్మార్గాలను కృశ్చేవ్ విమర్శిస్తూ అంతర్జాతీయ పరిణామాలతో 'ఓడలొ గల వడ్డలోని అడేశం ప్రవేశపెడుతూ.దవి వర్ణించాడు.

కమ్యూనిస్టుదేశాలమీద అమెరికా యుద్ధం ప్రారంభిస్తే, సోవియట్ ప్రజలు తమ మాతృదేశాన్ని కాపాడుకోగలరు. అందుకు కృశ్చేవ్ ఇల్లా అన్నాడు

'వియత్నామ్‌లో అమెరికా కాను దురాక్రమణ చేయలేదంటుంది. ఉత్తర వియత్నాం తన దేశంలో తాను దురాక్రమణదారు ఏలాగయిందో మరి.

"అమెరికను జలాంతర్గాములు ఉత్తర వియత్నామ్ నౌకలు చొచ్చుకుపోయి వుండలేదు. తమ తీరానికి వేల మైళ్ళ దూరంలో ఉత్తర వియత్నాం జలాంతర్గాములు ప్రవేశించినది అమెరికను యుద్ధ నౌకలు అని ఆలా ప్రవేశించి సైనిక చర్యలకు రెచ్చగొట్టాయి."

వీయోర్ మంత్రివర్గంపై కాసనసభలో ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం మొన్న వీగిపోయింది.

టర్కీ దురాక్రమణ ధోరణి ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం: ఐరాసలో సైప్రస్ హెచ్చరిక

ఐరాస, ఆగస్టు 8

సైప్రస్‌పై టర్కీ దండయాత్ర జరిపే వన్నాహాలలో భాగంగా యుద్ధ నౌకలను తరలించుతున్నదని, ఇది ప్రపంచ యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందని సైప్రస్ ప్రతినిధి నేడు భద్రతా సంఘంలో హెచ్చరించారు.

సైప్రస్‌పై టర్కీ విమానాల దాడివల్ల ఉత్పన్నమయిన పరిస్థితిని చర్చించేందుకు భద్రతా సంఘం నేడు సమావేశమయింది.

విషమరూపం ధరించిన సైప్రస్ సంక్షోభాన్ని చర్చించేందుకై గత రాత్రి భద్రతా సంఘం అత్యవసర సమావేశం జరిగింది. ఐరాస సైనికదళాల కమాండర్ జనరల్ తిమ్మయ్య కాపున్న బోరాట విరమణ ప్రతినిధి వివరమయ్యాయి. ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ భద్రతామండ అధ్యక్షుడు పిల్సన్ తెలియచేశారు.

జనరల్ తిమ్మయ్య తన ప్రయత్నాలను ఇంకా కొనసాగిస్తున్నారని, ప్రభుత్వ నాయకులతోను, టర్కీ-తాకి నాయకులతోను నిత్య సంబంధాలను పుంచుకుంటున్నారని అధ్యక్షుడు సివెర్టు పిల్సన్ నద్యుంకు చెప్పారు.

టర్కీ జెట్ విమానాలు దాడిచేసిన ప్రాంతాలకు, మాన్‌సోరియాపద్ద రక్షణ కావాలని కోరిన టర్కీ-తాకియులకు సహాయపడేందుకు ఐరాసదాడాలొక్కి దర్యాలు తీసుకున్నాయని పిల్సన్ అన్నాడు.

టర్కీ జరిపిన సైనిక దర్యా అనంతరం టర్కీ-, సైప్రస్, గ్రీసు దేశాల విజ్ఞప్తుల మేరకు పరించి ఈ సమావేశం జరుగుతున్నది.

సైప్రస్ ముఖ్యప్రతినిధి రోసిడ్స్ వికోసియాలో సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్‌తో సంప్రతింపులు జరిపి నేటి సమావేశానికి హాజరయ్యాడు.

ఆయన సమావేశానికి హాజరుకాకముందు టీవ్యూటీప్రసారిని మాట్లాడుతూ భద్రతాసంఘానికి విజ్ఞప్తి చేస్తూ టర్కీ పాయిఫ దుర్మార్గమును అంతమొందించవలసిందిగా కోరాడు. విమాన దాడులు జరపటంద్వారా సామూహిక హత్యలకు టర్కీ పాల్పడిందని ఆయనవిమర్శించాడు.

టర్కీ తాకియులను గ్రీకు తాకియులు బలప్రయోగాలద్వారా అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందువల్ల పర్యవసానంతీవ్రవరిస్థితిని చర్చించేందుకు భద్రతా సంఘం నమావేశమవ్వాలని టర్కీ తన విజ్ఞప్తిలో పేర్కొన్నది.

సైప్రస్‌పై దాడి

సైప్రస్ ప్రతినిధి రోసిడ్స్ ప్రసంగిస్తూ, సైప్రస్‌పై దాంబుల వర్షాన్ని కురిపించినట్టు కొద్ది నిముషాల ముందు తనకు చెలిఫోను ద్వారా నమాచారం అందిందని, వాస్తవానికి ఈ సమయంలో సైప్రస్‌పై శీకరదాడి జరుగుతున్నదని అన్నారు.

ఇది ప్రపంచ యుద్ధంగా పరిణమించే ప్రమాదం వచ్చునని ఆయన హెచ్చరించారు.

టర్కీకి చెందిన ఆపు యుద్ధ నౌకలు, 28 సైనిక వాహక నౌకలు సైప్రస్‌వైపు తరలి వెళ్ళాయని ఆయన అన్నారు. ఎంత నష్టం వాటిల్లిందీ ఇంకా సమాచారం అందలేదని ఆయన అన్నారు.

సైప్రస్ ప్రభుత్వానికి చెందిన ఒక గన్‌బోటుపై జరోవ్ ఓడరేవులో దాడి జరిగిన కారణంగా, అది అగ్ని జ్వాలలకు ఆహుతయిన నట్టు, దాని సిబ్బంది 5 గురు దవిపోయినట్లు మరో 13 మంది గాయపడ్డట్లు ఐరాస ప్రతినిధి తెలియచేశారు. వీరంతా గ్రీకు తాకియులే.

సైప్రస్‌కు చెందని రెండు నావలపై అదే ఓడ రేవులో టర్కీ జెట్ విమానాలు నేటిరాత్రి కాల్పులు జరిపాయని ఆ ప్రతినిధి అన్నాడు. దాడి జరిపిన రెండు విమానాలలో ఒకటి క్రేషి పోయి కూలిపోయిందని, మరొకటి ఇంకా మరి తుపాకులతో కాల్పులు జరుపుతూనే ఉన్నట్లు ఆయన తెలియచేశారు.

విమాన విధ్వంసకదళం కాల్పులు జరిపి నందున టర్కీ విమానం కూలిపోయిందో లేక ఇతర ప్రమాదంవల్ల కూలిపోయిందో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

న్యాయమైన మార్గాన్ని అవలంబించవలసిందిగా గ్రీకు తాకియులకు చేసిన హెచ్చరిక తమ 'టర్కీ దర్య' అని అన్నాడు.

ఒకగ్రీకు గస్తీ నౌకను టర్కీ జెట్ విమానాలు ముంచివేసాయని టర్కీ విదేశాంగమంత్రి నేటిరాత్రి అన్నారు.

సైప్రస్‌పై రేపుకూడ టర్కీ జెట్ విమానాలు గస్తీపేదుతో తిరుగుతూ ఉంటాయని టర్కీ అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

గ్రీకు తాకియులు నివసించే వక్యామ్మాన్ గ్రామంపై టర్కీ జెట్ విమానాలు కాల్పులు జరిపినట్లు ఐరాస ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఈ విధంగా టర్కీ విమానాలు కాల్పులు జరపటం నేడు అయిదవ సారని కూడ ఆయన అన్నారు.

ఆగస్టు 10 ప్రదర్శనాలను జయప్రదం చేయండి

కార్మికులకు, ప్రజలకు శ్రీ మద్దూరి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 8

నగర కాంగ్రెస్ యూనియన్ కౌన్సిల్ అధ్వర్యాన ఆగస్టు 10వతేదీన ఆహార ధాన్యాలధరల పెరుగుదలకునిరసనగా ఉస్మాన్ గంజ్ వద్ద జరిగే ప్రదర్శనలలో రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా, అన్నికార్మిక సంఘాల నాయకులు, ప్రజలు, పెద్దవత్తునపాల్గొనివ్రభుత్వ విధానాలపట్ల తమ తీవ్రనిరసనను వ్యక్తం చేయమని నగర కాంగ్రెస్ యూనియన్ కౌన్సిల్ తరపున అన్ని కార్మికసంఘాలకు, ప్రజలకు ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ మద్దూరి మొహియుద్దీన్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఆయన ప్రకటనలో ఇలావుంది.

"దేశంలో ఆహార పరిస్థితి రోజు రోజుకు విషమిస్తున్నది. ప్రభుత్వం తీసుకున్న పైపై చర్యలవల్ల పరిస్థితి చక్కబడకపోగా ఇంకా తీవ్రమవుతున్నది.

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వం వెనుకాడుతున్నది. లాభాపేక్షవదలండి. టోకు వ్యాపారులనుండి ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వంస్వాధీనం చేసుకోకపోతే ఈ సమస్య పరిష్కారం కావటం అసాధ్యం. దళ్దాచ్యాపారాన్ని అదుపులో పెట్టడానికి ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవటం లేదు. దీనివల్ల బ్లాక్‌మార్కెట్లు, దొంగ వ్యాపారులు విరాజంకంగా ప్రజల్ని దోచుకుంటూనే ఉన్నారు.

బ్యాంకుల్ని జాతీయం చేయడానికి ప్రభుత్వం ఇష్టపడటంలేదు. బ్యాంకు విచ్చే డబ్బాలపై ఆధారపడే ఐదా వ్యాపారులు బియ్యం విల్వలు పెంచి కృత్రిమంగా ధరలు పెంచుతున్నారు.

అందువల్ల ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని జాతీయంచేయాలని,బ్యాంకుల్ని జాతీయం చేయాలని డిమాండ్‌చేస్తూ ఉస్మాన్‌గంజ్‌నుంచి ప్రదర్శన జరపాలని వివిధ కార్మిక సంఘాలు నిర్ణయించాయి.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గట్టిగా ప్రతిఘటించి, ఆందోళన చేస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి. అందువల్ల ఏకేంద్ర కార్మిక సంఘానికి అనుబంధించబడిన్నా, రాజకీయ విభేదాలు విస్మరించి, అందరు తక్షణావసరమయిన ఆహార సమస్యా పరిష్కారం కోసంజరిగే ప్రదర్శనలో విరివిగా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాం."

ముషీరాబాద్, నవనగర్, ఆల్విన్‌గంజ్‌ల నుండి విడి విడిగా ఊరేగింపులు ప్రతాప్‌గిర్ కోతికి చేరుకుంటాయి. అక్కడ నుండి అందరూ ఒకే ఊరేగింపుగా ఉస్మాన్ గంజ్‌కు బయలుదేరి వెళతారు. (వి. వి.)

"అవసరమైతే అతి తీవ్ర చర్యలు తీసుకోడానికి వెనుదీసేదిలేదు"

ఆహార సమస్యపై ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని చక్కబరచడానికి అవసరమైతే "అతి తీవ్రమైన చర్యలు" తీసుకోవడానికి తాను వెనుదీయనని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు. ఆందోళన గొల్పుతున్న ప్రస్తుత సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం అత్మవిశ్వాసం కల్గిపున్నదని ఆయన అన్నారు

ఇటీవల ఆరోగ్యం క్షీణించిన శ్రీ కృష్ణమీనన్ విలేకరులతో సంభాషించడం ఇదే మొదటి.

"వచ్చే రెండునెల్లో దేశం చాలా క్లిష్టమైన ఆహార పరిస్థితిని ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే ఈ సమస్యను ఆత్మవిశ్వాసంతో పరిష్కరించడానికి పూర్తి ప్రయత్నం చేయడానికి ప్రభుత్వంలోనూ, ప్రజలలోనూ నిశ్చయం వ్యాపించి ఉంది. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు లేవు. ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. ఇటువంటి దురదృష్టకర విషయమే కాగలదుగని అన్నాము.

"ఎన్ని కష్టాలు ఉన్నప్పటికి మనం ఆత్మ విశ్వాసంతో ఉండటం చాలా ముఖ్యమైన విషయం. తీసుకొన్నారున్న ఈ సమస్యను అధిగమించడానికి పూర్తి ప్రయత్నం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనడానికి అవసరమైన అధికారాలను ప్రభుత్వం తీసుకోవడానికి వెనుదీయదు. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు లేవు. ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. ఇటువంటి దురదృష్టకర విషయమే కాగలదుగని అన్నాము.

(మిగతా 8 వ పేజీలో)

టర్కీ ఉప ప్రధాని ప్రకటన

మాన్‌సొరా ప్రాంతంపై టర్కీ విమానాలు కాల్పులు జరుపుతున్నాయని, టర్కీ ఉప ప్రధాని శెమెర్ నజర్ నేడు పత్రికా విలేకరులతో అన్నాడు.

తాము జరిపిన ప్రయత్నాల్ని వివరించినా కావటంతో ఈ దాడికి పూనుకోవలసి వచ్చిందని అయన అన్నాడు.

గుర్తుతెలియని విమానాలు

లండన్, ఆగస్టు 8

టూర్పు సైప్రస్‌లోని శెరెవియా, పాపగుస్తా ప్రాంతాలపై నేడు మూడుగుర్తు తెలియని జెట్ విమానాలు ఎగిరాయని ఐరాస ప్రతినిధి ఒకరు నికోసియాలో చెప్పారు.

సైప్రస్ పరిస్థితి - ప్రత్యేకించి. వాయవ్య సైప్రస్ పరిస్థితి "అత్యంత తీవ్రంగా" వుందని ఇంతో పందొమ్మిదేమీటలేదని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

ఈ ప్రాంతంలో నిన్న జరిగిన తీకర పోరాటంలో 6 గురు దవిపోయారు. 13 మంది గాయపడినారు.

టర్కీనొకా, సైనిక మరియు దళాల్ని సర్వ సన్నద్ధంగా వుండాలని టర్కీ ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

టర్కీ విమానాల గూఢచారి చర్యలు

విన్నటివినం వాయవ్యసైప్రస్‌లోని పోలిస్ ప్రాంతంపైన నాలుగు టర్కీ జెట్‌విమానాలు జరిపినగూఢచారి దర్యాలను పురస్కరించుకొని నేడు తూర్పుటర్కీదీవిలో మధ్యధరా నముద్రంలోని ఇస్కందరూన్ రేవు ప్రాంతాల్లో టర్కీ యుద్ధవిమానాలు, యుద్ధనౌకలు గస్తీ చర్యలు జరుపుతున్నాయని ఇస్తాంబుల్ కు చేరిన ఆనధికార వార్తలనుబట్టి తెలుస్తూవుంది.

(మిగతా 8 వ పేజీలో)

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఆగస్టు 12, 13 తేదీల్లో విజయవాడలో సమావేశం

విజయవాడ ఆగస్టు 8

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఆగస్టు 12, 13 తేదీలలో విజయవాడలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ప్రకటిస్తున్నారు.

ఆహార సమస్య, సత్యాగ్రహం దర్యాప్తియాలుగా వుంటాయి. పత్యంతం 11 వ తేదీ సాయంత్రానికే విజయవాడ చేరుకోవాలని ఆయన కోరుతున్నాము.

హైద్రాబాద్‌లో 3 వేల మంది ఆహారప్రదర్శన

గవర్నరుకు మెమోరాండం అందజేత

హైద్రాబాద్, ఆగస్టు 8 (వేయాలపి. ఆహార నిల్వాదారులను అదుపులో పెట్టాలపి వారి మెమోరాండంలో కోరారు.

స్థానిక ప్రతిపక్షపార్టీలు ఉమ్మడిగా ఏర్పాటు చేసిన పౌర ఆహార సంఘటన అధ్వర్యాన నిన్న 8 వేలమందితో ఉక్కడ పెద్ద ఆహార ప్రదర్శన జరిగింది.

ఇందులో పంయుక్త పోలిస్టుపార్టీ, జన సంఘం, హింద్ మజ్దూర్ సభ, ఇత్తెహాదుల్ ముసల్మీన్‌తో పాటు, పోటీ కమ్యూనిస్టు పార్టీ వారూపాల్గొన్నారు.

ప్రదర్శకులు రాజ్ భవన్‌కు వెళ్ళి గవర్నర్ శ్రీ వద్దంతాను విశ్వేషు ఒక మెమోరాండం నమర్పించారు. నగరంలో రోజువారీ 7500 క్వింటాల్ల బియ్యం విముదల చేయించాలని, బియ్యం క్వింటాల్‌కు 47 పైసల ధర ఏర్పాటు గోధుమ కిలో 40 పైసల చొప్పున ధర నిర్ణయించాలని ప్రతి రెండువేల కుటుంబాలకు ఒకటి చొప్పున చౌక దుకాణాలు ఏర్పాటు చేయాలని కూడా వారు డిమాండు చేశారు.

రాజభవన్ పరిసర ప్రాంతాలలో నభలు, ప్రదర్శనలపై పోలిసులు విధించిన ఉత్తర్వులు ఆమలు జరిపారు. ప్రదర్శనలను ఆక్కడికి రెండు వర్లాంగుల దూరంలోనే నిలిపివేశారు.

ప్రదర్శనలో పాల్గొన్న పార్టీల తరపున నలుగురు ప్రతినిధులమ మాత్రమే రాజ్‌భవన్‌లోనికి వెళ్ళడానికి అనుమతించారు. వారు గవర్నరుకు తమ మెమోరాండం అందించారు.

కోయంబత్తూరులో గాలివాన జౌళిమిల్లు భాగంకూలి 5 గురు కార్మికులకుగాయాలు

కోయంబత్తూరు, ఆగస్టు 8

నేటి మధ్యాహ్నం ఐదుట పీచన పెద్ద గాలివాన మూలకంగా ఐదుటకు సమీపంలో ఉన్న జౌళిమిల్లులోని ఒకభాగం కూలిపోవటం మూలకంగా ఇరవై శ్రీలంకోసహా అయిదుగురు కార్మికులు గాయపడ్డారు.

ఈ సంఘటన జరిగినప్పుడు ఆ కార్మికులు యంత్రాలను తుడుస్తున్నారు. వారందరినీ వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు ఇద్దరి స్థితి పరిస్థితి ప్రమాదంగా ఉన్నట్లుతెలుస్తోంది.

వియత్నాం సరిహద్దులో సైనిక సమీకరణ ఉభయ ప్రభుత్వాలచే

వియత్నాం సరిహద్దు, ఆగస్టు 8

ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లకు మధ్య సరిహద్దుగా వెడ్‌హైనదికి ఇరువైపుకి ఉభయ వియత్నాం ప్రభుత్వాలు తమ తమ సైన్యాలను సమీకరించాయి.

దక్షిణ వియత్నాం ప్రధాని జనరల్ ఖాన్ వేసు సరిహద్దువద్ద మోహరించియున్న తన సైన్యాలను, సైనికసామగ్రిని కదలునుని సంప్రదింపులు జరిపాడు.

హాంకాంగ్ తుఫాన్ ప్రమాదంలో ఇద్దరుమృతి

హాంకాంగ్, ఆగస్టు 8

హాంకాంగ్‌కై వీచిన పెనుతుపానులు చేసిన 'సైన్‌బ్రోత్తలు' తగిలి యిద్దరు మరణించారు అనేకమంది గాయపడ్డారు. హాంకాంగ్ హార్బర్‌లోని వార్ధా ఓడలు ప్రమాదంలో చిక్కుకున్నాయి.

పిలిప్పైన్స్‌లో తుఫానుగాలివల్ల పెనుగాలి ప్రమాదానికి గురయి ఆరుగురు చనిపోయారు 20 మంది మత్స్యకారులు ఆంతు తెలియకు దాపోయారు.

పెట్టుబడిదారీవిధానం అంటే ఇదే...!

ఇది ఆహార సంక్షోభం, ధరల సంక్షోభం మాత్రమేకాదు; దీన్ని పెట్టుబడిదారీ సంక్షోభం అంటారు!

ఆహారం లేకనా? వుంది. కాని అధికలాభార్జన కోసం దాన్ని కొనివేశారు, విల్వజేశారు.

పెద్దపెద్ద బ్యాంకర్లు పెద్దపెద్ద భూస్వాములు, ఐదా వ్యాపారస్తులు, వడ్డీవ్యాపారస్తులు ప్రజల ఆహారాన్ని కొల్లలుగా నిల్వ చేశారు, ధరలు బాగా పెరిగేవరకు, ప్రజలు ఆకలిమంటలతో మాడేవరకు, ఎంత ధరైనాపెట్టి కొనేవరకు, ఆహారాన్ని విల్వజేయగల పెట్టుబడి వారికి ఉంది అన్నందు వాడు అమ్ముకారు. లాభాలపై లాభాలను తీస్తారు ఇదే పెట్టుబడిదారీ విధానం. ఇదే భారతచేత వరిపాలకవర్గం అనునరింపుతూన్న పెట్టుబడిదారీ మార్గం.

దీనిని మనం తోనివేయాలి. ఎందుకంటే...కాంగ్రెస్ నాయకులచే "సోషలిజం"గా పిలువబడే ఈ పెట్టుబడిదారీ మార్గంఅంటే ఆకలిమంటలు, పంక్షోభాలు గనుక!

—'న్యూసీడ్' మంది

"జ్యోతి" మోటారు పంపులు

(1 అం॥ మొదలు 8 అం॥ వరకు)

ప్రత్యేక విషయములు:—
1. ఎంతతక్కువ కరెంటు అయ్యి 2. ఎక్కువ వీరు తోడుట కి కష్టంగు, ప్యాకింగు తాడు అందు వలన కలుగు బాధలు యిందులో లేవు. 4. మోటారు బోటర్లో ఎంక్లోజ్డ్ రకము. అందువలన వీరు, క్రిము కీటకములు లోని వైళ్ళ మీదకు పోవు.

మరిన్ని వివరములకు విద్యుద్వీపకులను సంప్రదించండి.



తయారు చేయువారు

జ్యోతి లిమిటెడ్, బరోడా-3

బ్రాంచి ఆఫీసు రాజమండ్రి రోడ్డు, ఏకిందరాబాదు. విద్యుద్యంత్రాలు తూయు అంగడి దేశమునకు ఫోనులు సిందిశేటు. కాన్వెంటువీధి. విజయవాడ 1 ఫోను. 173

ST-000 A TL ENGLISH

విశాలాంధ్ర

అధిక ధరల నిరసన ప్రదర్శనలో పాల్గొనండి

అడగనిదే అమ్మైనా పెట్టదట అని ఆవమ్మ కన్నతల్లి కాక, సవతి తల్లి అయినప్పుడు, ఆడినిగానివినిపించుకోనప్పుడు రగడచేయాలి, రాద్ధాంతం చేయాలి. లేకుంటే, అర్ధాకలితో మాడి చావాలి

దొంగ నిల్వదారులనూ, ధాన్యం టోకు వ్యాపారులనూ, వీరికి అండగా వున్న క్యాంకు యజమానులనూ కన్న కొడుకులుగా చూసుకొంటున్న ప్రభుత్వానికి, ప్రజలు సవతి పిల్లలయ్యారు. ఆకలితో వారు వేసే హాహాకారాలు తన్ను రక్షించాలనే ఉద్దేశంతో చేసే గోల అయింది.

తిండి సమస్య పట్ల ప్రతి పక్షాల ఆందోళనాత్మక వైఖరిని ప్రధాని శాస్త్రి విమర్శించడం ఇలానే ఉంది.

శ్రీ శాస్త్రి ముఖ్య మంత్రులకు వ్రాసిన లేఖలో ఇలా అన్నారు.

"వారికి (రాజకీయ పార్టీల నాయకులకు సభ్యులకు) ప్రభుత్వాన్ని విమర్శించే హక్కుంది. ప్రస్తుత పరిస్థితిలో, ప్రభుత్వంలోని లోపాలను బయట పెట్టడానికి సంపూర్ణావకాశముంది. వీరు తమ ఆగ్రహాన్ని నిరసనను బహిరంగంగా తెలియజేయవచ్చు. ... అయితే ప్రత్యక్ష కార్యాచరణకు దిగటం పరిమితనేనా అనే విషయం నాకుతెలిదు కొన్ని పార్టీలు ఇదివరకే ఇందుకు పూనుకొన్నాయి. మరికొన్ని పార్టీలు నేడోరేపో ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభించాలని నిర్ణయించాయి. ఇది ప్రభుత్వానికిగాని, రాజకీయపార్టీలకుగాని మంచిదికాదు. ప్రజలకు అసలే మంచిది కాదు."

ఆహార సంక్షోభం నేడే ప్రారంభమయినది కాదు ఆసుకోకుండా, ఆకాశంనుండి వడ్డ పిడుగూ కాదు.

ధాన్యంసోసహా అన్ని జీవితావసరాల ధరలు, చాలా రోజులనుంచీనే క్రమంగా పెరుగుతూ వున్నాయి. కళ్ళంలోని మంట గోడౌనులు చేరిన వెంటనే తిండి గింజల కొరత ఏర్పడింది, ధరలు చుక్కలంటాయని దేశం నలుమూలలనుండి వార్తలందుతూ వచ్చాయి. రాయితాలద్వారా, నకిలీ ద్వారా, ప్రదర్శనల ద్వారా, విజ్ఞప్తి పత్రాలద్వారా ప్రభుత్వానికి వారినుండి ఎటువంటి చర్యా తీసుకోవాలని ప్రభుత్వాన్ని తిండికోసం చట్టబద్ధ పద్ధతుల్లో పోరాడే ప్రజలను, పార్టీలను విమర్శించే నైతిక హక్కుంది? ప్రధాని చెప్పినట్లు నరుకు వ్యాపారుల చేతుల్లోనే వుంది కాబట్టి, ధరలువారిమాట వింటాయి కాని ప్రభుత్వం మాట వింటాయా?

అందువల్ల తిండికోసం పోరాటం కానసాగాలి; దొంగనిల్వలను బయటికి లాగేవరకు, అవి సరసమైన ధరలకు ప్రజలకు అందేవరకు, ఇకముందు ఇలాంటి సంక్షోభం ఏర్పడకుండేందుకై తోకు ధాన్యం వ్యాపారాన్ని, బ్యాంకులను ప్రభుత్వం జాతీయం చేసేవరకు ఈపోరాటం కొనసాగాలి.

ఈనెల 8, 10 తేదీల్లో ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన రాష్ట్రవ్యాపితంగా జరిగే ప్రదర్శనలు ఈ పోరాటంలో భాగమే.

ప్రధాని చెప్పినట్లుగానే ఇది ఏ ఒక్క పార్టీ సమస్యకాదు. ప్రజలందరి సమస్య ప్రజలు ఏ మోతాదులో ఐక్యమై పోరాడగలరో ఆ మోతాదులో కొరెక్కాలు సాధించుకోగలరు అందువల్ల రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా ఈ ప్రదర్శనల్లో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

బెల్గామ్‌లో పూర్తి హర్తాలు

విద్యార్థుల సమ్మెకు సానుభూతిగా

బెల్గామ్, ఆగస్టు 7

ఇక్కడ కాలేజీ విద్యార్థులు జరుపుతున్న సమ్మెకు సానుభూతిగా వర్తకాంలోని వ్యాపార సంస్థలు, సినిమాలు, హోటళ్ళు అన్ని నేడు మూసివేయబడినాయి.

మైసూరు యూనివర్సిటీకి అనుబంధంగా వున్న ఇతర కాలేజీలలోగల కాలేజీ ప్రిన్సిపాల్స్ తమ ప్రిన్సిపాల్ కూడా తొలగించాలని డిమాండ్ చేస్తూ జూనై 23 వ తేదీ నుండి ఇక్కడి కాలేజీ విద్యార్థులు సమ్మెచేస్తున్నారు.

వేశారు. చీకటి బజారు ధరలనే బహిరంగ మార్కెట్ ధరలుగా నిర్ణయించారు. ఢిల్లీలో దొంగ నిల్వలు తనిఖీచేయలేదన్నారు ఢిల్లీలోనేకాదు ఏ తోకు వ్యాపారినుండి గింజలు జప్తుచేసిన ఉదంతం ఇంత వరకు లేదు.

ఇదీ, ప్రజల ప్రాణాలను రూపాయల్లో మార్చుకొంటున్న దొంగ వ్యాపారులపట్ల ప్రభుత్వం అవలంబించిన వైఖరి

ఈపరిస్థితుల్లో ప్రజలేమిచేయాలి? వారి ప్రయోజనాలే తమ తమ ప్రయోజనాలుగా, వారినిమమేతమనిమంగా మనుతున్న కమ్యూనిస్టుపార్టీ లాంటి రాజకీయపార్టీలు ఏమిచేయాలి? పిన్న పాలయి పాయ్యాయి, విజ్ఞప్తులయ్యాయి, పార్లమెంటులో ప్రసంగాలు అయ్యాయి. ఇక మిగిలింది శాంతియుత పోరాటం. అందుకని కమ్యూనిస్టు పార్టీ ఆగస్టు 24 నుండి 28 వరకు అధిక ధరలకు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేయాలని నిర్ణయించింది. సంయుక్త సోషలిస్టు పార్టీ మొదలగు ఇతర ప్రతిపక్షాలు కూడా పోరాటానికి ఉపక్రమిస్తున్నాయి.

ప్రభుత్వ ఉత్తర్వులను, చట్టాలను ధిక్కరిస్తున్న వీరు వ్యాపారులతో, దొంగనిల్వదారులతో లాలూచీ తుస్తీ పడుతున్న ప్రభుత్వం ఈ ఆందోళన పట్ల అవలంబిస్తున్న వైఖరి ఏమిటి? 'అహమ్మదాబాద్ ఐడ్' ఉద్యమాన్ని సంఘ వ్యతిరేక చర్యలనే పేరున, లాఠీలతో, కాల్పు వాయువులతో అణిచివేయాలనే ధోరణిలో ప్రభుత్వం పోతోంది.

ఇంతవరకు ఎనిమిది మంది ప్రాణాలు బలి అయ్యాయి. 230 మంది గాయపడ్డారు. 300 మందిని అరెస్టుచేశారు. 'ఇండోర్ బంద్' ఉద్యమం ప్రారంభం కాకముందే కమ్యూనిస్టుపార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేశారు. ప్రభుత్వం దండనీతితో వూనుకొన్నట్లుంది.

తమ దొంగనిల్వలను బయటికి తెచ్చి అమ్మడానికి వ్యాపారులకు 15 రోజులు వ్యవధి ఇవ్వాలని, ఇంత వరకు వీరు చట్టం ఉల్లంఘిస్తూ వున్న వ్యక్తికి వారిపై ఎటువంటి చర్యా తీసుకోవాదని ప్రకటించిన ప్రధానికి, తిండికోసం చట్టబద్ధ పద్ధతుల్లో పోరాడే ప్రజలను, పార్టీలను విమర్శించే నైతిక హక్కుంది? ప్రధాని చెప్పినట్లు నరుకు వ్యాపారుల చేతుల్లోనే వుంది కాబట్టి, ధరలువారిమాట వింటాయి కాని ప్రభుత్వం మాట వింటాయా?

అందువల్ల తిండికోసం పోరాటం కానసాగాలి; దొంగనిల్వలను బయటికి లాగేవరకు, అవి సరసమైన ధరలకు ప్రజలకు అందేవరకు, ఇకముందు ఇలాంటి సంక్షోభం ఏర్పడకుండేందుకై తోకు ధాన్యం వ్యాపారాన్ని, బ్యాంకులను ప్రభుత్వం జాతీయం చేసేవరకు ఈపోరాటం కొనసాగాలి.

ఈనెల 8, 10 తేదీల్లో ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన రాష్ట్రవ్యాపితంగా జరిగే ప్రదర్శనలు ఈ పోరాటంలో భాగమే.

ప్రధాని చెప్పినట్లుగానే ఇది ఏ ఒక్క పార్టీ సమస్యకాదు. ప్రజలందరి సమస్య ప్రజలు ఏ మోతాదులో ఐక్యమై పోరాడగలరో ఆ మోతాదులో కొరెక్కాలు సాధించుకోగలరు అందువల్ల రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా ఈ ప్రదర్శనల్లో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆహార సమస్యపై ఆందోళన తగదట

ప్రజలకు ముఖ్యమంత్రిగారి హితవు

కర్నూలు, ఆగస్టు 8

ఆహార ధాన్యాల కొరత, ధరల పెరుగుదల సమస్యవల్ల ప్రజలు ఆందోళనాత్మక వైఖరిని విసర్జించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విన్న స్థానిక మున్సిపాలిటీవారు ఇచ్చిన పౌరసన్మానం సందర్భంలో ప్రజలకు హితవు చెప్పారు.

ఈనాడు యేర్పడిన ఐక్యసంఘ ప్రభుత్వాలే శిరిపోతుంది. కొత్తసంఘటన వచ్చే పరిస్థితి అదేకుదుటపడుతుంది. కష్టాలు కలకాలం కాపురముండవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

బొంబాయి డాక్‌లేబర్ బోర్డు గుమస్తాల సమ్మె తిరిగి ప్రారంభం

బొంబాయి, ఆగస్టు 8

4నెలల బోనస్ ఇవ్వవలసిందిగా కోరుతూ బొంబాయి డాక్ లేబర్ బోర్డులో పనిచేస్తున్న దాదాపు 800 మంది గుమస్తాలు మరల తమ సమ్మె ఉధృతం చేయాలని నిశ్చయించారు. ఈ సమ్మె ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన బొంబాయి క్లీనర్ కార్మికుల యూనియన్ అధ్వర్యంలో జరుగుతుంది.

గుమస్తాల ప్రతినిధులకు, అధికారుల ప్రతినిధులకు శేంద్ర కార్మిక వ్యవహార మంత్రి ఆర్. కె. పాటిలియా సమక్షంలో ఢిల్లీలో నిన్న జరిగిన రాయబారాలు విఫలం కావడంతో సమ్మె తిరిగి ప్రారంభమైంది.

ఈ సమ్మెవలన బొంబాయి హార్బర్‌లో పనికి ఆటంకం కల్గలేదని యూనియన్ ప్రతినిధి తెల్పారు.

గుమస్తాల, బోర్డు అధికుల మధ్య ఏర్పడిన వివాదాన్ని తాను పరిష్కరిస్తానని శ్రీ పాటిలియా సమక్షంలో ఢిల్లీలో నిన్న జరిగిన రాయబారాలు విఫలం చెందటంతో సమ్మె తిరిగి ప్రారంభమైంది.

ఈ సమ్మెవలన బొంబాయి హార్బర్‌లో పనికి ఆటంకం కల్గలేదని యూనియన్ ప్రతినిధి తెల్పారు.

"కొలంబో ప్రతిపాదనలను ఆమోదించి భారతదేశంతో చైనా చర్చలు ప్రారంభించాలి"

హిరోషిమా మహాసభ విజ్ఞప్తి

హిరోషిమా, ఆగస్టు 7

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించటం, వాటిని అమలు జరపటం అనే ప్రాతిపదికపై భారతదేశంతో చైనా ప్రభుత్వం సంబంధాలు ప్రారంభించాలని హిరోషిమాలో అణ్వాయుధ వ్యతిరేక మహానభ విజ్ఞప్తి చేసింది.

భారతదేశంతోపాటు ఈ మహాసభకు 45 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

జపాన్ సోషలిస్టు పార్టీ, జపాన్ ట్రేడ్ యూనియన్ల జనరల్ కౌన్సిల్ అధ్వర్యాన ఈ మహాసభ ఏర్పాటయింది.

భారత - చైనా వివాదం శాంతియుత పద్ధతిలో పరిష్కారానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి బర్మా, కాంబోడియా, సింహళం, ఘనా, ఇండోనేషియా దేశాలు చేస్తున్న ప్రయత్నాలను మహాసభ బలపరిచింది.

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించటం, అమలుజరపటం అనే ప్రాతిపదికపై సంబంధాలు ప్రారంభించాలని ఏకగ్రీవంగా తీర్మానించిన అంతర్జాతీయ మహాసభలో ఇది మొదటిదని భారత్‌ప్రతినిధులలో ఒకరయిన శ్రీ రమేష్‌చంద్ర అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీలకళాశాలలు

అనేకం స్థాపించవలసినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

అనంతపురం, ఆగస్టు 8

రాష్ట్రంలో అనేక శ్రీం కళాశాలలు ఏర్పాటు చేయటకు ప్రభుత్వం తలపెట్టినట్లు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి వేదిపుల ఒక సభలో మాట్లాడుతూ చెప్పారు

వేదిపుల చేసిన పౌర సన్మానానికి సమాధానం చెబుతూ, అనంతపురంలో నిర్మించతలపెట్టిన శ్రీం ఆట్సు కళాశాలకు ప్రజలు ఉదారంగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.

అనంతపురంలో గనుల, లోహ విద్యలో పోస్టు గ్రాడ్యుయేట్సు కోర్సులు ప్రారంభించే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

ఆహారధాన్యాల ఉత్పత్తి పెరికం చేయాలని వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేశారు.

న్యాయవాదుల సంఘ సమావేశంలోనూ, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సమావేశంలో నూ కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగించారు.

బ్రిటిష్ గయానాలో 7వ రాజకీయపార్టీ అవతరణ

బ్రిటిష్ గయానా, ఆగస్టు 8

బ్రిటిష్ గయానాలో తన నాయకత్వాన "జస్టిస్‌పార్టీ" పేర్చబడిన పెద్దిజగన్ మంత్రివర్గంనుండి 1962 లో బైటకువచ్చి వేయబడిన న్యాయవాది శ్రీ బరాసింగ్‌రాయ్ నేడిక్కడ ప్రకటించాడు. ఇది గయానాలో 7 వ రాజకీయ పార్టీ.

1962 జూన్ వరకు పెద్దిజగన్ మంత్రివర్గంలో శ్రీ రామ్‌హోం మంత్రిగా వుండేవాడు.

ఇప్పటికే బ్రిటిష్ గయానాలో ఆరు పార్టీలు వున్నాయి. వాటిపేర్లు: పీపుల్స్ ప్రోగ్రసివ్ పార్టీ, (2) పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్, (3) యునైటెడ్ ఫోర్స్, (4) నేషనల్ లేబర్ ఫ్రంట్, (5) గయనా యునైటెడ్ ముస్లిం పార్టీ, (6) గయానా ఇండిపెండెన్స్ పార్టీ.

సి.డి.యల్.యఫ్.పీకనొక్కిన ఘనకార్య మెవరిది?

పిడివాదుల నిందాప్రచారానికి జబ్బాబు

"కానసనక వర్తక్ష సమాళేళ నమీక్ష"అని జనశక్తి ప్రతినిధి పేరుతో జూనై 25 వ తేదీ జనశక్తిలో ప్రకటించిన వ్యాసము చదివినాను.

అందులో అవాస్తవాలు ఆధారముతో "కమ్యూనిస్టులుగా పిలిపించుకోవడము తమ గుత్త సొమ్ము అయినట్లు", "తమ అన్ని సొత్తన్నట్లుగా భావించి సి. డి. యల్. యఫ్. పీక యెందుకు కోపపడికినట్లు" అని వ్రాసుంచ బడింది. "పార్టీ పత్యత్వం అడక్కుండానే అయి చేసే నత్యత్వము ఎలాంటిదో, ఆ పార్టీ ఎలాంటిదో వేళే చెప్పాల్సిన పనిలేదు" అనే సాహసమైన "వక్యాన్ని" వివరించడం జరిగింది.

వాస్తవము యేమిటి?

దురదృష్టవశాత్తు పార్టీ రెండుగా చీలడియ బడింది. అసెంబ్లీ పార్టీ కూడా చీలి పోవడము, చేసినవారవుతారట! ఇదే వారి హేతువాదము! ఈ వాదనను అంగీకరించకపోతే, "అవకాశవాదము." పోటీ పార్టీ మిత్రులు కాస్త ఆలోచించాలని కోరుతున్నాను.

సుందరయ్యగారంటే నాకు చాలా గౌరవం వుంది. అసెంబ్లీ పార్టీలో నైనికుడుగా ఆయన క్రింద పనిచేసినాను. ఈ విషయాన్ని ఎవరూ కాదనలేదు. అయినప్పటికీ సుందరయ్యగారు నాయకుడుగా వుంటూనే "కమ్యూనిస్టు యుు. ఎల్ ఏ. లు ప్రజాకార్యాలు మాని కలాపాలు" సాగిస్తున్నారని, మంత్రుల చుట్టూ తిరుగుతూ తమ స్వార్థముకోసరము పనిచేస్తున్నారని నిందాప్రచారము జనశక్తిలో జరుగుతూ వుంటే సుందరయ్యగారు అనిచేక పోవడము నన్ను ఆశ్చర్యపరచింది. ఇటువంటి బలహీనతలు మాలో యెవరిలైనా వుంటే పాపం

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి

[యం. యల్. ఎ.]

పలితంగా అభ్యుదయ శక్తులు ప్రతివక్షంగా వుంటారా లేదా అనే సమస్య ఉత్పన్నమయింది. దీని మంది బయట పడటానికి మొదటి పట్టుగా విశ్వాసాన్ని కూడగొనే నాయకుడెవరో సి. డి. యల్. యఫ్ ను యడా ప్రకారంగా వుంచాలని సుందరయ్యగారికి ప్రాథమికంగా తెలియ జేయబడింది. సుందరయ్యగారిని నాయకుడుగా గుర్తించకపోతే సి. డి. యల్. యఫ్ ను విచ్ఛిన్నం చేసినవాడు మీరే అవుతారని సుందరయ్యగారు, వారిమిత్రులు జవాబుయిచ్చినారు.

మొదటి పత్యంలకు విశ్వాసము లేకపోయినప్పటికి సుందరయ్యగారిని నాయకుడిగా ఎన్నుకోవాలట! ఆ విధంగా ఆంగీకరించని వారే సి. డి. యల్. యఫ్. ను విచ్ఛిన్నము సమావేశములో విమర్శించి, తక్కు చిద్దడానికి ప్రయత్నించిందలేదేం! ఆధారాలు లేకుండానే ప్రజా ప్రతి నిధులను ప్రజలలో అవమాన పరచడము: అవిశ్వాసం పెరిగితే దాని కి బాధ్యులెవరు

అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడుగా వుంటూ శ్రీ యల్లా రెడ్డిగారిని రాజ్యపర అభ్యర్థిగా అంగీకరించి, అయినే యల్లారెడ్డిగారికి బోటీగా హనుమంతరావుగారిని బలిపెట్టడము పార్టీ నాయకుడుగా చేయవలసిన పనేనా. కమ్యూనిస్టుపార్టీ గౌరవాన్ని ఈ పోటీ పాడు చేసింది. ఎం. ఎల్. ఏలుగా వున్న మేము ఇంత మొత్తుకొని తిరగడము అసాధ్య మయింది. ప్రతి కాంగ్రెసు వర్యుడూ మమ్ము యి త్తిపొడిచాడు: వ్యు తు న్నా డు. ఉన్నత్త వ ప్ర ణ ఉదలి సత్యాగ్రహము చేస్తున్న సమయంలో ఈ పనిని ప్రతిపక్ష నాయకుడైన సుందరయ్యగారుచేయడమనిపశ్చాహమవలసినదిలోవున్న మమిని కాంగ్రెసుకు వరప్రసాదంగా మారింది. కాంగ్రెసును పుత్సాహ పరచింది. ప్రతిపక్షం పీరసించి పోయింది. అవటి ముఖ్యమంత్రి కాంగ్రెసు వర్యులను పుత్సాహపరచడానికి "కమ్యూనిష్టు పార్టీలో తగిబోటీతో చీరిక్యొచ్చాయ"ని. "సత్యాగ్రహాన్ని గురించి యేమీ తయ పడనక్కరలేదని" చెప్పిన పుణ్యాన్ని యెవరూ మరువలేదు. ఈ సంఘటన పార్టీలో అవిశ్వాసాన్ని పెంచింది. చీరిక దారి తీసింది.

ప్రభుత్వం రాజమండ్రి, పేరు మిల్లును పెట్టుబడిదార్లకు అమ్మ దలచింది. అందుకు సుందరయ్యగారి బాబు తోడ్పడింది. మిల్లు అమ్మకానికి ప్రతిపక్ష నాయకుడు అంగీకరించారని పత్రికలలో గోల అయ్యేవరకు యెరికి. కడకు తమ రాజకీయాలతో యీ కనించే వారికికూడా ముందరయ్యగారి బాబు వంగతి తెలియదు. పేరు మిల్లును అమ్మ రాదనే ప్రభుత్వ చర్యను అందిస్తూ శ్రీ టి. నాగిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టిన తీర్మానానికి సుందరయ్యగారు అధ్యంతరము పెట్టడము వమ్ము అభ్యర్థవరచింది. చేసిన పొరపాట్లను సుందరయ్యగారు అంగీకరించక వాటిని సమర్థించుకోనడానికి అయిన చేసిన ప్రతి ప్రయత్నము అవిశ్వాసాన్ని పెంచింది. చీరిక దారి తీసింది. అందుకు కార్యకర్త ఇతరులపై నెట్టడము నిర్మాణయుక్తమైన విమర్శ కాదు. 'నేను నిన్ను అత్మవిమర్శచేస్తాన"ని (I Sellcriticiseyou) వెన్నడము తప్ప మరేమికాదు.

సి డి యల్ యఫ్ ను 'సఫా' చేసిందెవరు?

"విశాల సంపటనగా .. వున్న సి. డి. యల్. యఫ్ ను సపా చేశారని కమ్యూనిస్టు పార్టీపై జనశక్తి ప్రతినిధి నింద వేయడము పాహసమేఅవుతుంది. సి. డి. యల్. యఫ్ లో అంతకు ముు న వు న్న పా ర్టి సభ్యులను పార్టియేతర వ్యక్తులను కమ్యూనిస్టు పార్టీలో కలుపుకు రావడానికి తీవ్రమైన కృషి చేసినాము. అవిధంగా నమీకరించబడగిరిశే విశాలాంధ్రపదనగా సి. డి. యల్. యఫ్. ను వుండ బద్ధని, వ్రతినిధ స్థానాన్ని విడువకోవద్దని అనుకాము. పోటీపార్టీ మిత్రులు తీవ్రమైన కృషిచేసి, పార్టీయేతరులు యెకరూ కమ్యూనిస్టు పార్టీలో కలుపుకుండా చేయగలిగారు. అందుకు అవలంబించిన పద్ధతులు గౌరవమైన పద్ధతులని నేను అనుకోను. కడకు కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధిగా గుర్తిందడానికి అవసరమైన సంఖ్య (23 మంది వున్నాము, మొక్కొడ్డు మాళ్‌కరి) కే ప్రతినిధిపార్టీగా గుర్తింపే సంఖ్య వుంటుంది.) రాసిండా చాలా దీక్షతో పోటీపార్టీ మిత్రులు తీవ్రమైన కృషి సాగించారు. ఆ విషయంలో వారు జయప్రదం కాలేకపోయినారు. శ్రీ పాపిరెడ్డిగారు మాతో వుండడానికి నిర్ణయించుకున్నారు కనుక సి డి యల్.యఫ్ ను 'సఫా' చేసిందెవరో అరిందమని కోరుతున్నాను. పాపిరెడ్డిగారు తప్ప పార్టీయేతరులు ఎవరూ కమ్యూనిస్టు పార్టీలో లేనప్పుడు సి. డి. యల్.యఫ్.గా వ్యవహరించడము ఆర్థ రహితము, అందుకే ఆసెంబ్లీలో కూడా కమ్యూనిస్టు పార్టీగా వ్యవహరించడానికి నిర్ణయించుకున్నాం.

శ్రీ పాపిరెడ్డిగారు యెవరు

ఈయనది అనంతపురం జిల్లా కదిరి తాలూకా. ఆ తాలూకా తొలి ఉద్యమములో ఒక ప్రముఖుడు. అభ్యుదయవాది. ఆ తాలూకా కమ్యూనిస్టుపార్టీ నిర్మాతలలో ఒకడు. 1952 నుండి 1962 జనవరినెలవరకు పార్టీ నభ్యుడు దీర్ఘ కాలము తాలూకా కమిటీ సభ్యుడు, కమ్యూనిస్టుపార్టీ రాజకీయాలలోనూ, కార్యక్రమములోనూ యోకటించేవాడు. కమ్యూనిస్టుపార్టీ ప్రతిపక్ష స్థానాన్ని విడువకోవాలని అతురత వడినాడు ఆయనతో నేను దర్పించినాను. ఆసెంబ్లీ కమ్యూనిస్టుపార్టీలో సభ్యుడుగా వుండడానికి ఆయనే ముందుకు వచ్చినాడు ఆయన పార్టీ ఎత్వాన్ని కోరనూలేము, పార్టీ సభ్యుడుగా వుండమని నేను కోరనూలేదు.

అయినప్పటికి జనశక్తి ప్రతినిధి "పార్టీ సభ్యత్వం ఆడక్కుండా యిస్తే సభ్యత్వము యెలాంటిది, ఆ పార్టీ యెలాంటిదో చెప్పవలసిన పనిలేదని" వ్రాయడము ఆశ్చర్యంగా వుంది.

ఐనాగా ప్రతిపక్షంగా కమ్యూనిస్టుపార్టీ గుర్తిందవలకుండా పోటీపార్టీ మిత్రులు చేసిన కృషిని పాపిరెడ్డిగారు తగ్గుముఖ చేశారని ఆక్రోశాన్ని వెల్లడించడమేవారి చుద్దేశమైతే నాకు అభ్యంతరములేదు.

లేక వారి కృషిని తగ్గుము చేసినవాడు పాపిరెడ్డిగారేనని. - ఆయనపై జిల్లాలోని పోటీ పార్టీ మిత్రులు కోపాన్ని పెంచడము ఈ వ్యాసకర్త వుద్దేశమయితే అది దురదృష్టకరమైన ఆలోచన. ఆ రకంగా ఆలోచించే స్వేచ్ఛ వారికి వున్నమాట నిజమే. అయితే అది వారి సొంత చద్దలేనా?

లేక పాపిరెడ్డిగారు వ్యక్తిత్వము లేని వ్యక్తిగా చిత్రించాలని - కమ్యూనిస్టుపార్టీ అటు వంటి వ్యక్తిత్వము లేనివారికి తయారుచేసి తొలిచూపే "ఎవకావాడ"పార్టీ యని రుజువు చేయడమే మీ ఉద్దేశ్యమైతే అది విచారంవడగినది. ఊహించుకోవడమూ - తన తుహ నిజమని భ్రమకు కలిగించుకోవడమూ, దానిపై ఆధారపడి రుజువులవడ ప్రయత్నించడమూ ఎంతటివని పని కాదని నేను అంగీకరిస్తాను. అందుకు యెంతో దాకడక్కయము, ధైర్యము, అతి తెలివి అవసరము. ఆ టు వంటి లక్షణాలను ప్రదర్శించడము యిప్పుడే కాదు ఎప్పుడూ కొంది కి క్కు లం ను జనశ క్తి వ క్తి డి లేని ప్రాంతాలకు పంపడం మంచిదని అభిప్రాయపడ్డాను. కాంబోడియాలకు టూరిస్టు కేంపు ఏర్పాటుచేసిన స్థానిక పేదల ఆసంతృప్తికి గురికావి వద్దకుండా ప్రభుత్వం అవలంబించాలని కోరాను.

ఆయినప్పటికి జనశక్తి ప్రతినిధి "పార్టీ సభ్యత్వం ఆడక్కుండా యిస్తే సభ్యత్వము యెలాంటిది, ఆ పార్టీ యెలాంటిదో చెప్పవలసిన పనిలేదని" వ్రాయడము ఆశ్చర్యంగా వుంది.

ఐనాగా ప్రతిపక్షంగా కమ్యూనిస్టుపార్టీ గుర్తిందవలకుండా పోటీపార్టీ మిత్రులు చేసిన కృషిని పాపిరెడ్డిగారు తగ్గుము చేశారని ఆక్రోశాన్ని వెల్లడించడమేవారి ఉద్దేశమైతే అది దురదృష్టకరమైన ఆలోచన. ఆ రకంగా ఆలోచించే స్వేచ్ఛ వారికి వున్నమాట నిజమే. అయితే అది వారి సొంత చద్దలేనా?

లేక పాపిరెడ్డిగారు వ్యక్తిత్వము లేని వ్యక్తిగా చిత్రించాలని - కమ్యూనిస్టుపార్టీ అటు వంటి వ్యక్తిత్వము లేనివారికి తయారుచేసి తొలిచూపే "ఎవకావాడ"పార్టీ యని రుజువు చేయడమే మీ ఉద్దేశ్యమైతే అది విచారంవడగినది. ఊహించుకోవడమూ - తన తుహ నిజమని భ్రమకు కలిగించుకోవడమూ, దానిపై ఆధారపడి రుజువులవడ ప్రయత్నించడమూ ఎంతటివని పని కాదని నేను అంగీకరిస్తాను. అందుకు యెంతో దాకడక్కయము, ధైర్యము, అతి తెలివి అవసరము. ఆ టు వంటి లక్షణాలను ప్రదర్శించడము యిప్పుడే కాదు ఎప్పుడూ కొంది కి క్కు లం ను జనశ క్తి వ క్తి డి లేని ప్రాంతాలకు పంపడం మంచిదని అభిప్రాయపడ్డాను. కాంబోడియాలకు టూరిస్టు కేంపు ఏర్పాటుచేసిన స్థానిక పేదల ఆసంతృప్తికి గురికావి వద్దకుండా ప్రభుత్వం అవలంబించాలని కోరాను.

పోలెండ్ అధ్యక్షుని మృతి

వార్సా, ఆగస్టు 7

పోలెండ్ అధ్యక్షుడు జవార్స్కి నేడు మృతిచెందారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

దక్షిణ పోలెండ్‌లో జన్మించిన జవార్స్కి గని కార్మికుడుగా కొంతకాలం పనిచేశాడు.

పన్న వయస్సులోనే రెడ్ గార్డులలో చేరి రష్యా విప్లవ పోరాటంలో పాల్గొన్నాడు. విప్లవ కార్యకలాపాలను జయప్రదం చేయడంలో ఆయన ప్రవర్తించిన దీక్ష, పట్టుదల, ధైర్యోత్సాహాలు అందిరిచేత ప్రశంసలు అందుకున్నాయి.

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

పోలెండ్ అధ్యక్షుడు అలెక్జాండర్ జవాదిత్స్కి మృతికి తన సంతాపాన్ని వెల్లడించుచూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడు పోలెండ్ ప్రధాన మంత్రికిక సందేశాన్ని పంపించారు.

ఆ సందేశంలో యిలా వుంది:

మీ అధ్యక్షుడు అలెక్జాండర్ జవాదిత్స్కి మరణించారని తెలిసి మేము చాలావిచారపడ్డాం. పోలిష్‌ప్రజలిక్ అధ్యక్షుడైన తదుపరి అయన సేవలను గురించి తెలుసుకోవగల భాగ్యం నాకు లభించింది.

భారతప్రజల్నంతా తరపున, భారతప్రజల తరపునా, నా తరపున స్వాతంత్ర్య వీరుడైన అధ్యక్షుడు మరణించినందుకు పోలెండ్ ప్రజలకు మా గాఢసంతాపాన్ని అందజేస్తున్నాం.

అమెరికా దురాక్రమణను ఖండిస్తూ ప్రదర్శనలు

పారిస్, ఆగస్టు 8

ఉత్తర వియత్నాంపై అమెరికా ఘాతుకంగా దాడి జరిపినందుకు నిరసనగా పారిస్‌లో మన్న 3500 మంది ప్రదర్శనలు జరిపారు.

శాంతి సంఘ అధ్యక్షుడు ఫ్రెడరిక్ జోలియో క్యూరీ ఆధ్వర్యాన ఈ ప్రదర్శన జరిగింది. అగ్నేయాసియాను తటస్థీకరణ చేయాలని వెంటనే జెనీవా మహాసభ జరపాలన్న ప్రాంసు ప్రభుత్వ విధానాన్ని వీడ వసుద్ధించాడు.

టోకియోలో

ఉత్తర వియత్నాంపై అమెరికా జరిపిన దురాక్రమణను ఖండిస్తూ టోకియోలో 300 మంది జపాను పార్లమెంటు సభ్యులు ప్రదర్శన చేశారు.

అమెరికా రాయబార కార్యాలయం ముందు ఈ ప్రదర్శన జరిగింది.

పెకింగ్‌లో

అమెరికా దురాక్రమణను ఖండిస్తూనూ, దురాక్రమణ దాడుకు వ్యతిరేకంగా ఉత్తర వియత్నాంప్రజలకు సంఘీభావం తెలుపుతూనూ పెకింగ్‌లో వేలాదిమంది విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

5 లక్షలమంది ప్రజలు ప్రదర్శనలో పాల్గొన్నారని అంచనా.

అమెరికా యుద్ధనౌక గస్తీ చర్య లు

వాషింగ్టన్, ఆగస్టు 8

టోంకిన్ సింధుశాఖలో అమెరికా యుద్ధనౌక గస్తీ దర్యాప్తు కొద్ది రోజుల్లోనే ముగుస్తుందని, అయితే మరల కొద్ది రోజుల్లోనే ఈ గస్తీకార్యక్రమం తిరిగిప్రారంభమౌతాయని అమెరికా రక్షణశాఖ అధికారులు వెల్లడించారు.

అమెరికా వార్తాసంస్థ ప్రపంచ మంతటా ప్రసారంచేసే వాయిస్ ఆఫ్ అమెరికా ప్రతినిధి ఇంటర్వ్యూ ఇస్తూ రక్షణశాఖ అధికారులు ఈ మంత్రి పై విధంగా చెప్పారు.

అధికధరల నిరసనోద్యమం

వ్యవసాయ కార్మికులకు గుంటూరుజిల్లా సంఘంవిజ్ఞప్తి

తెనాలి, ఆగస్టు 8

ఆహారధరలు పెరిగిపోకటానికి నిరసనగా జరిగే ఉద్యమంలో గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మికులు విరివిగా పాల్గొనాలని గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఈ సమస్యను మధ్యవర్తి పరిష్కారానికి వినేదించడానికి ప్రభుత్వం వమ్మతించకపోవడం విచారకరం. పే కమిషన్ రూపొందించిన ఆల వెన్

విజయవాడ మార్కెట్లో అక్కుళ్లు మాయం

ప్రభుత్వ ధరల ప్రకటన తరువాతకూడా సడుకు విడుదలగాక ప్రజల అగచాట్లు

విజయవాడ, ఆగస్టు 8

రాష్ట్రప్రభుత్వం బియ్యం ధరలు ప్రకటించటంతో విజయవాడలో సామాన్యుల దుర్భరావస్థతాత్కాలికానందుకున్నదంపే అతిశయోక్తికాదు. ప్రభుత్వం ధరలు ప్రకటించకముందు కిలో 0.68 పైసలకు బియ్యం ఎక్కడబడితే అక్కడ విరివిగాదొరికాయి ప్రభుత్వ చర్యతో వాటిధర కూడా పెరిగిపోయింది. సామాన్యుడివాడే అక్కుళ్ళు బియ్యం ఈ రోజు మార్కెట్టులో మటుమాయమయ్యింది

దినదిన గండంగా బ్రతుకు లీడిస్తున్న పేద వ్రజానీకం, మధ్యతరగతి వ్రజలు, ఎక్కువధర పెట్టి సన్నాలవంటి నాణ్యత రకం బియ్యం కొనలేంపే గుద్దుబెట్టికి వస్తున్నాయి.

ఏదుకాణానికి వెళ్ళినా మా దగ్గర అక్కుళ్ల బియ్యం లేవంటున్నాడు. కొన్నిచోట్ల మాత్రం వున్నరకం బియ్యం కొద్దిగా దొరుకుతున్నాయి. అవుకూడా ఎక్కువనిల్వలు లేవని వ్యాపారస్తులు చెబుతున్నాడు.

చిల్లర వ్యాపారి కథనం

విజయవాడలో బియ్యానికి కరువు ఏమిటని అడిగిన వ్రశ్నకు ఒక చిల్లర దుకాణదారుడు ఇలా సమాధానం చెప్పాడు:

ఈ వూరిలో బియ్యంలేక కరువంటూ లేదు. కావలసినన్ని బియ్యం వున్నాయి. కావాలంపే వ్రక్క మిళ్ళనుంది లారీ మీద గంటలో వచ్చినంత బియ్యం తెప్పించగలం. కాని వ్రభుత్వ అధికారులనుపరిన్నవ్న అవకతవక వల్లనే ఈ కొరతకు దారావరణ కారణం.

బియ్యం గరిష్ఠ ధర ఈ విధంగా నిర్ణయిస్తామని వ్రభుత్వం వ్రకటన చేసింది. అందువల్ల ఆ ధర ఎంత వుంటుందో - లారీమీద వస్తుందో - వెట్టమీద వస్తుందోనని భయంతో - మేము (చిల్లర వర్తకులం) మా దగ్గరవున్న సరకును వరకును వరిమించుకున్నాం.

వ్రభుత్వం కంట్రోలుపెట్టకముందు వెల్లె బియ్యం కిలో 88 పైసలకు విస్తారంగా అమ్మాం. అప్పుడు 80 పైసలుకు అమ్మాలని కరెక్టరు మాదన ఉంది. అంపే అధికారులు మాదించిన ధర కంపే కిపైసల ఎక్కువకు అమ్మకం జరిగింది.

ఇవేవల మంత్రులు విజవాడ వచ్చారు. ఆ తర్వాత వెల్లబియ్యం కిలో ధర 0.88 పైసలుగా నిర్ణయిస్తూ వ్రభుత్వ వ్రకటన వెలువడింది. అంపే అధివరకుమార్కెట్టు ధరకంపే రెండుపైసల తక్కువన్నమాట! ఈ ధర కయినా మిల్లర్లు, టోకువ్యాపారులు బియ్యాన్ని విడుదల చేయటంలేదు. వ్రభుత్వం నిర్ణయించిన ధరే 0.86 పైసలయితే ఇంకా ఎక్కువ ధర రాంటూలోవాలనే దోరణే వరకు విడుదల చేయకుండా మిల్లర్లు విగబట్టడానికి కారణం."

చెక్‌పోస్టుల దగ్గర నిల్చిపోతున్న బియ్యంలారీలు

విజయవాడలోని మిల్లర్లకు చిల్లరగా అమ్మవద్దని కలెక్టరుఉత్తర్వు లిచ్చారని తెలుస్తున్నది. అందువల్ల చిల్లర వ్యాపారాన్ని వ్రధానంగా వ్రక్క గ్రామాలనుంచి వచ్చేబియ్యంపై ఆధారవడుతున్నాయి. ఉయ్యూరు, జంక్షన్, దివి కాలూకా మొదలయిన చుట్టువల్ల వ్రాంతాల నుండి ఎక్కువగా విజయివాడ మార్కెట్టుకు బియ్యం వచ్చుంటాయి. కాని అయావ్రాంతాల మిల్లు యజమానులు లెవీని చెల్లించలేదని చెక్ పోస్టులదగ్గర లారీలమ అధికారులు నిల్చి వేస్తున్నారు. అందువల్ల ఆ బియ్యం కూడా విరివిగా రావటంలేదు. స్థానిక మిల్లర్ల బియ్యం విడుదల చేయకపోవటం, లెవీదు చెల్లించటం లేదని దారిలో లారీలను నిలిపివేయటం వల్ల చిల్లర దుకాణాలకు బియ్యం వస్తయికావటం లేదని చిల్లర వ్యాపారులు అంటున్నారు.

విజయవాడ-హైదరాబాదుల మధ్య తేడా

బియ్యం ధర నిర్ణయించటంలో హైదరాబాద్ ధరకూ, విజయవాడ ధరకు రు 10 ఉ శేదా పున్నదనీ, అందువల్ల ఈ వూరినుంచి ఏదో మాదిరిగా లారీమీద హైదరాబాద్ తీసుకు పోగల్గితే కనీసం 7, 8 రూపాయలు లాభం వుంటుందని ఒక బియ్యం మిల్లు గుమస్తా చెప్పారు.

కొంతమంది వర్తకులు దుకాణాలలో అమ్మకుండా తమ దగ్గరవున్న బియ్యాలను దాచి, తమ బందువులు, స్నేహితుల ద్వారా దొంగ చాటుగా ఇంద్ల వద్ద ఎక్కువ ధరకు అమ్మిస్తున్నారు. ఇలా అమ్మే బియ్యం ధర రు. 80 ల వరకు వుంటున్నది వ్రభుత్వం నిర్ణయించినదని 88 పైసలయితే బియ్యం మరీ మితంగా వుంటున్నాయి.

విజయవాడలో 100 పైగా చాకదుకాణాలు వున్నాయి. ఒక్కొక్క దుకాణానికి రోజుకు 5 బస్తాలు అయ్యాయి. మనిషికి 5 కిలోలు చొప్పున 88 పైసలు అమ్ముతారు. అంపే చాకడిపోయ్యారా అమ్మే మొత్తం బియ్యం రోజుకి 500 బస్తాలు, విజయవాడకు రోజుకు సుమారు 3000 బస్తాలబియ్యం అవసరమౌతాయి. అంపే 6వ వంతుమేరకే బియ్యంచాకడిపోరో లర్యమౌతున్నాయి. దీనివల్ల చాలామంది బియ్యందొరకక తిరిగి వెళ్ళిపోతున్నారు. గంటల తరబడి బియ్యంకొళ్ళుమీద నిలబడ్డా చివరకు బియ్యం దొరకక దీనవదనాలతో తిరిగి యిండ్లకు వెళుతున్నారు. ఈ రోజు ఉదయం కొత్తపేటలో ఒకటి రెండు చోట్ల దుకాణాలవద్ద ఘర్షణలు జరిగినట్లు తెలుస్తున్నది. ఉదయంనుంచే జనం దుకాణాలముందు నిల్చుండి, చివరకు బియ్యం దొరకకపోవటం వల్ల సహనంగా కర్రే కోపం తో ఘర్షణలకు దారితీస్తున్నాయి. చంటి పిల్లలను దంకే నెత్తుకొని బియ్యంకోసం ఆతురతతో మహిళలు కొట్లుకొట్లుకి తిరుగుతుండటం చూస్తే "ధాన్యాగారం'అన్న ఆంధ్రదేశాని కిదేమి దురవ స్థ అని అనిపిస్తున్నది. "ఈ రోజు బియ్యం దొరకక పేమ కూయ వంయలేకపోయాయి" అంటూ ఒక కొట్టాముందు నాపు చెప్పి తన దీనావస్థ వెళ్లబోసుకున్నదొక ముసలి అవ్వ.

బందరులో 16 కార్మికసంఘాల సన్నాహాలు

బందరు, ఆగస్టు 8

